పూ.పక్షీ: నను సహాపి విషయైరింద్రియాణాం స్వాపప్రబోధయోః ప్రాణే అప్యయం, ప్రాణాచ్చ ప్రభవం శృణుమః — 'యదా సుప్తః స్వప్నం న కంచన పశ్యత్యథాస్మిన్ ప్రాణ ఏవైకధా భవతి తదైనం వాక్సర్వైర్నామభిస్సహాప్యేతీ' (కౌ3-3) త్యత్ర. ।

సిద్ధాంతీ: తత్రాపి తల్లింగాత్ప్రాణశబ్దం బ్రహ్మైవ. యత్పునరుక్తమన్నాదిత్యసన్నిధానాత్ప్రాణస్యాబ్రహ్మత్వమితి, తదయుక్తం; వాక్యశేషవశేన ప్రాణశబ్దస్య బ్రహ్మవిషయతాయాం ప్రతీయమానాయాం సన్నిధానస్యాకించిత్కరత్వాత్.

పూ. పక్షి: శబ్దస్పర్శాది విషయములతో గూడ నింద్రియములు స్వాపమున ప్రాణమునందు లయమగుటయు జాగరితమున ప్రాణమునుంచి తిరిగి పుట్టుటయు వినుచున్నాముగదా. 'ఎప్పుడు నిద్రించువాడే విధమయిన కలను గాంచడో అపుడీ ప్రాణమునందే యేకభావము గలవాడగుచున్నాడు, అప్పుడీ ప్రాణమునుగూర్చి వాగింద్రియము సమస్త నామములతో గూడ లయమును చెందును.' అని శ్రుతి సమాధానము. చెప్పుచున్నది.

సిద్ధాంతి: ఆ శ్రుతియందు గూడ బ్రహ్మలింగమే కాన్పించుటవలన ప్రాణశబ్దము బ్రహ్మపరమే యగును. మరియు అన్నాదిత్యు లుపాస్యములని చెప్పి వాని సన్నిహితముగ ప్రాణము చెప్పబడుటవలన ప్రాణము బ్రహ్మము కానేరదని చెప్పుట యుక్తముగాదు. తరువాత వాక్య బలముచేత ప్రాణము బ్రహ్మపరమని కాన్పించుచుండగా,

ప్రాణము బ్రహ్మమనుట కిది లింగములు.

యత్పునః ప్రాణశబ్దస్య, పంచవృత్తౌ ప్రసిద్ధతరత్వం, తదాకాశశబ్దస్యైవ ప్రతివిధేయం. తస్మాత్సిద్ధం ప్రస్తావదేవతాయాః ప్రాణస్య బ్రహ్మత్వం.।

అత్ర కేచిదుదాహరంతి 'ప్రాణస్య ప్రాణం ప్రాణబంధనం హి సోమ్య మన' ఇతి చ, తదయుక్తం; శబ్దభేదాత్ప్ర

సన్నిధాన కారణ మేమియును చేయలేదు. (3) ప్రాణశబ్దము పంచవిధమగు ప్రాణమునం దెక్కువ ప్రసిద్ధముగ కాన్పించుచున్నదని చెప్పినవాదమునకు ఆకాశసందర్భమున చెప్పిన ప్రతివచనమే చెప్పతగియున్నది. [అనగా నాపాతముగ ప్రాణశబ్దార్థము ముఖ్యప్రాణమునందు భాసించినను, బ్రహ్మమును చెప్పు తరువాతి వాక్య బలముచే బ్రహ్మమునే గ్రహింపవలయును. ఆవాక్యము "ఈ భూతములన్నియు ప్రాణము నందె ప్రవేశించుచున్నవి. ప్రాణమునుండియె పుట్టుచున్నవని" చెప్పుచున్నది.] అందువలన ప్రస్తావదేవతయగు ప్రాణమునకు బ్రహ్మత్వము సిద్ధమగును.

అ॥ అధికరణమునకు స్వాభిప్రేతార్థవివరణానంతరము 'ప్రాణస్య ప్రాణం' (బృ 4-4-18) "ప్రాణబంధనం హి సోమ్య మనః" (ఛాం. 6-8-2) అను శ్రుతుల నీయధికరణమునకు విషయవాక్యముగ గ్రహించి వ్యాఖ్యానించిన వృత్తికారాదుల మతము నిరసింపబడుచున్నది.

ఈ యధికరణము నందు కొంతమంది "ప్రాణము నకు ప్రాణము." 'మనశ్శబ్దముచే నుపలక్షితుడగు జీవుడు

కరణాచ్చ సంశయానుపపత్తేః. యథా పితుః పితేతి ప్రయోగేఽన్యః పితా షష్ఠినిర్దిష్టాత్ప్రథమానిర్దిష్టః పితుః పితేతి గమ్యతే, తద్వత్ప్రాణస్య ప్రాణమితి శబ్దభేదాత్ప్రసిద్ధాత్ప్రాణాదన్యః ప్రాణస్య ప్రాణ ఇతి నిశ్చీయతే. న హి స ఏవ తస్యేతి భేదనిర్దేశార్హో భవతి. యస్య చ ప్రకరణే యో నిర్దిశ్యతే నామాంతరేణాపి స ఏవ తత్ర ప్రకరణే నిర్దిష్ట ఇతి గమ్యతే. యథా జ్యోతిష్టోమాధికారే 'వసంతే వసంతే జ్యోతిషా యజేతే' త్యత్ర జ్యోతిశ్శబ్దో జ్యోతి

ప్రాణశబ్దోపలక్షితమగు బ్రహ్మమునందున్న వాక్కు' అను వాక్యము లీ యధికరణమునకు విషయవాక్యములుగ నున్నదియని చెప్పిరి. ఇది యుక్తముగాదు, శబ్దభేదమునుబట్టి ప్రకరణమునుబట్టి గూడ విషయవాక్యమునుగూర్చి సంశయముండుట కెంత మాత్ర మవకాశము లేదు. తండ్రికి తండ్రి యను ప్రయోగమునందు ప్రథమావిభక్తిచే నిర్దిష్టమగుచున్న పురుషుడొకడు, షష్ఠీవిభక్తిచే నిర్దిష్టమగుచున్న పురుషుడు మరియొకడని తెలియుచున్నట్లే ప్రాణమునకు ప్రాణమను చోటగూడ శబ్దముల భేదముచే ప్రసిద్ధమగు నొక ప్రాణముకంటె రెండవ ప్రాణమన్యమని నిశ్చయింపబడుచున్నది. తండ్రియె తండ్రికి తండ్రియగుచున్నాడని జెప్ప శక్యముగానట్లే ప్రాణమే ప్రాణమునకు ప్రాణమగుచున్నదని జెప్పతగదుగదా? రెండవ వాక్యమునుగూర్చి యే ప్రకరణమున నేది నిర్దేశింపబడుచున్నదో దాని నాప్రకరణమునందు నామాంతరముచే నిర్దేశించినను, ప్రకరణబలముచే నదియె నిర్దేశింపబడుచున్నదని తెలిసికొనగలము. ప్రతివసంతఋతువునందును జ్యోతిస్సుచే యజనము

ష్టోమవిషయో భవతి, తథా పరస్య బ్రహ్మణః ప్రకరణే ప్రాణబంధనం హి సోమ్య మన' ఇతి శ్రుతేః ప్రాణశబ్దో వాయువికారమాత్రం కథమవగమయేత్? అతస్సంశయా విషయత్వాన్నైతదుదాహరణం యుక్తం. ప్రస్తావదేవతాయాం తు ప్రాణే సంశయపూర్వపక్షనిర్ణయా ఉపపాదితాః ।

చేయవలయునను అనువాక్యము జ్యోతిష్టోమ ప్రకరణమున వినబడుచున్నది. జ్యోతిః శబ్దమునకు జ్వలన మర్థమయినను జ్యోతిష్టోమ ప్రకరణమువలన క్రతువిశేషమే అర్థముగా గ్రహింపబడుచున్నది. అదేరీతిని పరబ్రహ్మ ప్రకరణమునందు వినబడు ప్రాణబన్ధనం హి సోమ్య మనః ఇతి వాక్యమునందలి ప్రాణశబ్దము వాయువికారమాత్ర మర్థమెట్లు తెలుపగలదు? అందువలన సంశయమునకు విషయముకాకుండుట వలన నుదాహరణము యుక్తముకాదు. ప్రస్తావదేవతయగు ప్రాణమునందు సంశయపూర్వపక్ష నిర్ణయము లుపపాదింపబడినవి. 23

<u>అధికరణ సంక్షేపార్థము</u> విషయవాక్యము నందలి ప్రాణశబ్దము వాయుపరము. ఆశబ్దము వాయువికారమునందు సుప్రసిద్ధము. ఇంద్రియసారములగు భూతములన్నియు ప్రాణమునందు లయమగుచున్నవి. ఇది పూర్వపక్షము. ఇందుకు సిద్ధాంతి సమాధానము. ప్రకృతమగు ప్రాణశబ్దము బ్రహ్మపరమని సూచించు లింగములనేకములు గలవు. ఉత్పత్తి

ప్రబోధములయందు ఇంద్రియములు మాత్రము వాయురూపమగు ప్రాణమునందు లయమగుచున్నవి. బ్రహ్మమునందు భూతములన్నియు లయమగుచున్నవి. ప్రకరణబలముచే ప్రాణశబ్దము బ్రహ్మపరమని నిశ్చయమగుచుండ అన్నాదిత్యాది పదముల సాన్నిధ్యము యేమియు చేయలేదు.

జ్యోతిరధికరణము

అ॥ బ్రహ్మము సర్వజగత్కారణమనియు అచేతనమగు ప్రధానము జగత్కారణము కానేరదనియు మొదటి అయిదు అధికరణములయందు ప్రదర్శింపబడినది. ఇట్టి జగత్కారణమగు బ్రహ్మము ఉపాస్యము జ్ఞేయమని రెండు రూపముల బరగుచున్నది ఉపాసనాబోధకములగు వాక్యములయందలి యుపాస్యవస్తువులు సాక్షాద్బ్రహ్మమును జెప్పుచున్నవా లేక మరియొకదానిని జెప్పువాయని అభిప్రాయభేదముండుటచే స్పష్టములగు లింగములచే నర్థనిర్ణయము చేయగల వాక్యముల విచారణ మున్ముం దారంభము చేయబడినది. బ్రహ్మము సర్వప్రతిష్ఠాస్థానమని ఆనందమయాధికరణమున సిద్ధముచేయబడినది. ఉపాస్యములగు ఆకాశవాయువులు

జ్యోతిశ్చరణాభిధానాత్ (సూ. 24)

ఇదమామనంతి— 'అథయదతః పరో దివో జ్యోతి-ర్దీప్యతే విశ్వతః పృష్ఠేషు సర్వతః పృష్ఠేష్వనుత్తమేషూత్తమేషు లోకేష్విదం వావ తద్యదిదమస్మిన్నంతః పురుషే జ్యోతి' రితి, (ఛాం3-13-7)।

తత్ర సంశయః. — కిమిహ జ్యోతిశ్శబ్దేనాదిత్యాది బ్రహ్మపరములని తరువాత రెండధికరణములలో నిశ్చయింపబడినది. తరువాత తేజస్సుగూడ తద్గ్రమేయని యీయధికరణమున చెప్పబడుచున్నది.

విషయము - అథ యదతః పరోదివో జ్యోతిర్దీప్యతే విశ్వతః.
విశయము - ఇక్కడ చెప్పబడిన జ్యోతిః శబ్దము బ్రహ్మపరమా లేక ఆదిత్యాదితేజఃపరమా?
పూర్వపక్షము - ఆదిత్యాది తేజఃపరము.
సిద్ధాంతము - పరబ్రహ్మపరము.
అవలోకనీయ శ్రుతులు -

ఛాం. 3-13-7, 8; ఛాం. 6-3-3; ఛాం. 3-13-7; బృ. 5-5-3; ఛాం. 3-12-1, 6; తై. బ్రా. 3-12-9, 7. బృ. 4-3-5; తై. బ్రా. 1-6-3, 3; కా. 2-5-15, బృ. 4-4-16, 24.

విషయవాక్యమునందలి జ్యోతిః = జ్యోతిశ్శబ్దము పరమాత్మ బోధకముగాని సూర్యాదిజ్యోతిర్బోధకముగాదు. ఏలనన్న చరణాభిధానాత్ = పాదోఽస్య విశ్వాభూతాని యను

కంజ్యోతిరభిధీయతే.కింవా పరమాత్మేతి. అర్థాంతరవిషయస్యాపి ప్రాణశబ్దస్య తల్లింగాద్బ్రహ్మవిషయత్వముక్తం. ఇహ తు తల్లింగమేవాస్తి నాస్తీతి విచార్యతే।

శ్రుతియందు చరణ అభిధానాత్ = పాదత్రయము చెప్పబడుటవలన !

[ఛాందోగ్యము 3–12 ఖండన గాయత్ర్యుపాసనము చెప్పబడినది. దీనికి అంగమగు హృదయ ద్వారపాలకోపాసనము పదమూడవఖండన 1–6 మంత్రముల నుదాహరింపబడినది. హృదయమునకు ప్రాగ్దక్షిణ పశ్చిమోత్తరోర్ధ్వములను నయిదు ద్వారములు గలవనియు వానికి వరుసగా ప్రాణాపానవ్యానోదాన సమానములను పేర్లుగల బ్రహ్మపురుషులు ద్వారపాలకులనియు వీరిని నుపాసించువారు హార్ద బ్రహ్మను పొందుదురనియు వివరింపబడినది. అటుతరువాత] ఈద్యులోకముకంటెను పైనను ఊర్ధ్వమున అనగా సర్వప్రాణివర్గముకంటెను పైనను భూరాది లోకములకంటెను మీద నేలోకములు గలవో, మఱియు వేనికంటె నుత్తమతరములు లేవో యట్టి యుత్తమలోకములందు స్వయం ప్రకాశమగు తేజస్సు వెలుగుచున్న(ఉన్న)దో అదియే యీ పురుషునిలో నున్న తేజస్సని పఠింపబడుచున్నది. ఇచట వినవచ్చుచున్న జ్యోతిఃశబ్దముచే నాదిత్యాదిజ్యోతిస్సు చెప్పబడుచున్నదా లేక పరమాత్మ చెప్పబడుచున్నదా? ప్రాణాకాశాది శబ్దములు మఱియొక యర్థమును చెప్పినను వినవచ్చుచున్న ప్రత్యేక లింగములచే బ్రహ్మపరములుగ

పూ. పక్షి : కిం తావత్ప్రాప్తం ? ఆదిత్యాదికమేవ జ్యోతిశ్శబ్దేన పరిగృహ్యేత ఇతి. కుతః; ప్రసిద్ధేః. తమోజ్యోతిరితి హీమౌ శబ్దౌ పరస్పరప్రతిద్వంద్వివిషయౌ ప్రసిద్ధౌ. చక్షుర్వృత్తేర్నిరోధకం శార్వరాదికం తమ ఉచ్యతే. తస్యా ఏవానుగ్రాహకమాదిత్యాదికం జ్యోతిస్తథా 'దీప్యతే' ఇతీయమపి శ్రుతిరాదిత్యాదివిషయా ప్రసిద్ధా. న హి రూపాదిహీనం బ్రహ్మ దీప్యత ఇతి ముఖ్యాం శ్రుతిమర్హతి. ద్యుమర్యాదత్వశ్రుతేశ్చ. న హి చరాచరబీజస్య బ్రహ్మణస్సర్వాత్మకస్య ద్యౌర్మర్యాదా

పూర్వసూత్రముల గ్రహింపబడినవి. ప్రకృతమున *అట్టిలింగమేమయిన నున్నదా లేదా యని విచారింపతగియున్నది.

పూ. ప॥ ఇప్పు డేమి సంప్రాప్తమగుచున్నది? యన జ్యోతిశ్శబ్దముచే నాదిత్యాది తేజస్సే పరిగ్రహింపతగియున్నది. ఏలనన్న (1) అర్థము ప్రసిద్ధముగా నుండుటవలన. పరస్పరము విరుద్ధములగు విషయములను తెలియజేయు తమస్సు జ్యోతిస్సను నీరెండు శబ్దములు సుప్రసిద్ధములు. నేత్రవ్యాపారమున కాతంకమును కలుగజేయు రాత్రులయందలి చీకటి మొదలగునది తమస్సని చెప్పబడుచున్నది. నేత్రవ్యాపారమునకు సాహాయ్యపడునట్టి యాదిత్యాది తేజస్సు జ్యోతిస్సనబడుచున్నది. పై శ్రుతియందలి 'దీప్యతే' ప్రకాశించుచున్నది యనుపదము ఆదిత్యాది జ్యోతిస్సునందు సుప్రసిద్ధము. (2) రూపవిహీనమగు *బ్రహ్మము ప్రకాశించుచున్నది యని శ్రుతికి ముఖ్యార్థముగ గ్రహింపతగదు. (3) మఱియు నీ జ్యోతిస్సునకు ద్యులోకము హద్దుగానున్నదని చెప్పుటచేత

యుక్తా, కార్యస్య తు జ్యోతిషః పరిచ్ఛిన్నస్య ద్యౌర్మర్యాదా స్యాత్ 'పరో దివో జ్యోతి' రితి చ బ్రాహ్మణం.।

మాధ్యమికః: నను కార్యస్యాపి జ్యోతిషస్సర్వత్ర గమ్యమానత్వాద్ద్యుమర్యాదావత్త్వమసమంజసం;।

పూ. పక్షి : అస్తు తర్హ్యత్రివృత్కృతం తేజః ప్రథమజం.।

కూడ నాదిత్యాది జ్యోతిరర్థమునే గ్రహింపవలయును. చరాచరములకన్నిటికిని కారణము సర్వాత్మకము నగుబ్రహ్మమున కాకాశము హద్దుగానున్నదనుట యుక్తము కాదు. జ్యోతిస్సు సృష్టి కార్యము, పరిచ్ఛిన్నము, కనుక ద్యులోకము హద్దుగా నుండవచ్చును. కనుకనే 'ద్యులోకముకంటే పైన నున్నది, యని శ్రుతి చెప్పుచున్నది.

మాధ్యమికుడు : బ్రహ్మకార్యమగుటవలన జ్యోతిస్సు గూడ బ్రహ్మమువలెనే యంతటను తెలియబడుచుండుటవలన దానికి ద్యులోకము హద్దుగానుండుట సమంజసము కాదు గదా ?

పూ. పక్షి: (4) అటులయినచో త్రివృత్కృతముగాని ప్రథమజమగు జ్యోతిస్సగుగాక! [తేజస్సు జలములు, అన్నము వరుసన పుట్టింపబడినవనియు ప్రాటికోటి అనుభవార్థమవి త్రివృత్కృతములుగా చేయబడినవనియు చాందోగ్య 6-2-3, 6-2-4 మంత్రముల నుదాహరింపబడినది. త్రివృత్కృతమనగా తేజస్సు,జలము.అన్నములలో ప్రతిది ముందు రెండేసి భాగములుగా విభజింపబడి తిరిగి ప్రతిదాని యొక భాగము రెండేసి

మాధ్యమికః : న; అత్రివృత్కృతస్య తేజసః ప్రయోజనాభావాత్.।

పూ. పక్షి: ఇదమేవ ప్రయోజనం యదుపాస్యత్వమితిచేత్.।

మాధ్యమికః : న; ప్రయోజనాంతరప్రయుక్తస్యైవాదిత్యాదేరుపాస్యత్వదర్శనాత్. 'తాసాం త్రివృతం త్రివృతమేకైకాం

సగభాగములుగా చేయబడినవి. తరువాత ప్రతిదాని సగభాగములో మిగిలిన వానియొక్క నాల్గవవంతగు నొక్కొక్క భాగము కలిపి మూడుపోగులుగల దారమువలె పైన చేయబడినవి. ఇట్లుచేయగా సగభాగము తేజస్సు, ఒక నాల్గవభాగము జలము ఒక నాల్గవభాగము అన్నము కలిసి ప్రకృతము ప్రాణికోటిచే ననుభవయోగ్యమగు తేజస్సేర్పడినది. అటులనే అనుభవయోగ్యములగు జలాన్నముల తెలియనగును. త్రివృత్కృతముగాని తేజస్సునకు పరిచ్ఛేదము లేకుండుటచే నది ప్రకృతమున జ్యోతిఃశబ్దార్థము గావచ్చుగదా యని పై ప్రశ్న ప్రతివచనముల తాత్పర్యము.]

మొదటి మధ్యవర్తి: ఇది సరికాదు. త్రివృత్కృతముగాని తేజస్సు ప్రాణికోటికి ప్రయోజనకారి కాదుగనుక నది జ్యోతిఃశబ్దార్థము కాతగదు.

రెండవ మధ్యవర్తి : త్రివృత్కృతముగాని తేజస్సు ఉపాస్యనగుటయే ప్రయోజనము.

మొదటి మధ్యవర్తి : ఇట్లనుట సరికాదు; మరియొక ప్రయోజనమున కుపయోగించు సూర్యాదు లుపాస్యము

కరవాణీ' తి. (ఛాం6-3-2) చావిశేషశ్రుతేః. న చాత్రివృత్కృతస్యాపి తేజసో ద్యుమర్యాదత్వం ప్రసిద్ధం.

పూ.పక్షీ : అస్తు తర్హి త్రివృత్కృతమేవ తేజో జ్యోతిశ్శబ్దం ।

లుగ కాల్పించుచున్నారు. "తేజోజలాన్నముల మూడింటిలో ప్రతియొకదానిని త్రివృత్కృత్వరిముగా జేసెదనుగాక యని సత్తను దేవత ఆలోచించెను" అని శ్రుతి చెప్పుచున్నది. ఈశ్రుతి సామాన్యజ్యోతిస్సును . చెప్పుచున్నదిగానీ విశేషము నేమియు చెప్పుట లేదు. [అనగా త్రివృత్కృతముగాని తేజస్సు ఉన్నదని గూడ శ్రుతి చెప్పుటలేదు గనుక నట్టి తేజస్సున కుపాస్యత్వము ప్రయోజనమని చెప్పవీలులేదు] మఱియు తేజస్సంతయు త్రివృత్కృతరూపముననే యుండుటవలన త్రివృత్కృతముగాని తేజస్సు ద్యులోకము హద్దుగాగలదను ప్రసిద్ధి లేదు.

పూర్వపక్షి : అటులయినచో త్రివృత్కృతమగు తేజస్సే జ్యోతిశ్శబ్దమున కర్థమనుట సమంజసము.

అ॥ జ్యోతిశ్శబ్ద మాదిత్యాది తేజస్సునందు సుప్రసిద్ధమగుటంజేసి దానిని గ్రహింపనగునని పూర్వపక్షి చేసిన యర్థనిరూపణమునకు మధ్యవచ్చిన శంకలను తొలిసిబుచ్చి యాశబ్దము త్రివృత్కృతమగు నాదిత్యాది తేజస్సునే తెలియచేయుచున్నదని పూర్వవాది స్థిరపరచుకొనెను. ఈ సందర్భమున మఱియొక ఆక్షేపణ కలుగుచున్నది.

మాధ్యమికః : నమూ_క్తమర్వాగపి దివోఽవగమ్యతే ఽగ్న్యాదికం.తేజో జ్యోతిరితి।

పూ. పక్షి : నైషదోషః; సర్వత్రాఽపి గమ్యమానస్య జ్యోతిషః 'పరో దివ' ఇత్యుపాసనార్థః ప్రదేశవిశేషపరిగ్రహో న విరుధ్యతే. న తు నిష్ప్రదేశస్య బ్రహ్మణః ప్రదేశవిశేషకల్పనా భాగినీ. 'సర్వతః పృష్ఠేష్వను_త్తమేషు లోకేష్వి' తి చాధారబహుత్వశ్రుతిః కార్యే జ్యోతిష్యుపపద్యతే తరామ్ 'ఇదం వావ తద్యదిద

మాధ్యమికుడు : జ్యోతిస్సు' అగ్ని మొదలగు రూపమున ద్యులోకమునకు క్రిందగూడ కాన్పించుచున్నదిగదా! [అప్పుడు జ్యోతిస్సునకు ద్యులోకము హద్దని యెట్లు చెప్పతగును?]

పూర్వపక్షి : ఇదియొకదోషము కాదు. జ్యోతిస్సు (4) అంతటను తెలియవచ్చుచున్నది. ఉపాసననిమి_త్తము ద్యులోకము హద్దుగాగలిగినట్లు స్థలవిశేషము పరిగ్రహించుట విరోధము కాదు. స్థలనిర్దేశము లేని బ్రహ్మమునకు ప్రదేశ శేవిశ కల్పనము తగదు. మఱియు ఉ_త్తమలోకము లన్నిటికంటెను పయిననున్నది. 'దానికంటెపయిన యేలోకము లేదు' అని ఆధారబహుత్వమును చెప్పుశ్రుతి కార్యరూపమగు జ్యోతిస్సువిషయమై మరింత యు_క్తిసహ మగుచున్నది. (5) ఇంతియ కాదు. 'ఈపురుషునియందు జ్యోతిస్సుగూడ నీజఠరాగ్నియే యను' శ్రుతియందు పరమ తేజస్సు జఠరమునందున్న తేజస్సునందధ్య_స్తము చేయబడుచున్నట్లు కాన్పించుచున్నది. ఉపాసనలయందు సాదృశ్యముగలవానికే అధ్యాస

మస్మిన్నంతః పురుషే జ్యోతి' రితి (ఛాం3-13-7) చ కౌక్షేయే జ్యోతిషి పరం జ్యోతిరధ్యస్యమానం దృశ్యతే. సారూప్య నిమిత్తాశ్చాధ్యాసా భవంతి. యథా 'తస్య భూరితి శిరః ఏకగ్ హి శిరః ఏకమేతదక్షర' మితి (బృ5-5-3). కౌక్షేయస్య తు జ్యోతిషః ప్రసిద్ధమబ్రహ్మత్వం. 'తస్యైషా దృష్టిస్తస్యైషా శ్రుతి' (ఛాం 3-13-7) రితి చౌష్ణ్యఘోషవిశిష్టత్వశ్రవణాత్. 'తదేతద్దృష్టం చ శ్రుతం చేత్యుపాసీతే' తి చ శ్రుతేః 'చక్షుష్యశ్చ శ్రుతో భవతి' (ఛాం3-13-8) తి చాల్పఫలశ్రవణాదబ్రహ్మత్వం. మహతే హి ఫలాయ, బ్రహ్మోపాసనమిష్యతే. న చాన్యదపి కించిత్స్వవాక్యే

గలుగును. 'అబ్రహ్మమునకు భూః అనునది శిరస్సు. శిరస్సు ఒకటియె. ఈభూః అనునక్షర మొకటియే' యనుశ్రుతి ఇందుకు దృష్టాంతమును చెప్పుచున్నది. భూశిరస్సుల రెండింటికి నేకత్వసంఖ్య సమానముగనుక భూఃఅను దానిని శిరస్సుగా నుపాసింపతగును. "ఈజఠరాగ్ని బ్రహ్మము కాదని సుప్రసిద్ధము. హస్తస్పర్శచే గలుగుజ్ఞానము జఠరాగ్నిని దెలిసికొను సాధనము. శ్రోత్రములను మూసికొనినపుడు వినబడుధ్వని దాని శ్రవణోపాయము"అని చెప్పుశ్రుతులచే జాఠరాగ్నికి నుష్ణము ధ్వనియు నున్నటుల తెలియుచున్నది. కావున జాఠరాగ్నియం దుపాసనముకొరకధ్యాస్యమని చెప్పబడు జ్యోతిస్సు జడము, బ్రహ్మము కానేరదు. (6) 'ఈ తేజస్సు దృష్టము. శ్రుతమ్ము' అని ఉపాసింపవలయును "ఇట్లు దెలిసికొనినవాడు అందరికిని దర్శనీయుడును విద్వాంసుడును కాగలడు" అనుశ్రుతులయం దుపదేశింపబడిన యుపాసన మల్పఫలకముగ తెలియుటచే

ప్రాణాకాశవజ్జ్యోతిషోఽస్తి బ్రహ్మత్వలింగం. న చ పూర్వస్మిన్నపి వాక్యే బ్రహ్మనిర్దిష్టమస్తి 'గాయత్రీ వా ఇదగ్ం సర్వం భూతే'మితి ఛందోనిర్దేశాత్. అథాపి కథంచిత్పూర్వస్మిన్ వాక్యే బ్రహ్మ నిర్దిష్టం స్యాత్. ఏవమపి న తస్యేహ ప్రత్యభిజ్ఞానమస్తి తత్ర హి 'త్రిపాదస్యామృతం దివీ'తి (3-12-16) ద్యౌరధికరణత్వేన శ్రూయతే. అత్ర పునః 'పరో దివో జ్యోతి'రితి ద్యౌర్మర్యాదాత్వేన. తస్మాత్ప్రాకృతం జ్యోతిరిహ గ్రాహ్యమితి ।

నీ తేజస్సు బ్రహ్మముకాదు. బ్రహ్మోపాసనము మహాఫలమునకు గదా గోరబడుచున్నది. (6) మఱియు ప్రాణాకాశములవలె జ్యోతిస్సునుగూర్చి చెప్పు వాక్యమునందెచ్చటను బ్రహ్మసూచకము లెంతమాత్రము కానరావు. సాక్షాత్తు ప్రాణమును చెప్పు వాక్యమునందు కాకపోయినను పూర్వవాక్యమునగూడ బ్రహ్మము నిర్దిష్టమగుటలేదు. "కాన్పించుచున్న యిది అంతయు గాయత్రియె" యనిచెప్పు, పూర్వవాక్యము గాయత్రీఛందస్సును గూర్చిమాత్రము చెప్పుచున్నది. ఒకవేళ నేదోయొకవిధముగ పూర్వవాక్యమునందు బ్రహ్మము నిర్దేశింపబడుచున్నది యనితలంచినను, దానిని ప్రకృతవాక్యమున గుర్తింప శక్యముకాదు "ఈబ్రహ్మముయొక్క మూడు పాదములు ద్యులోకమునందు నిర్వికారములుగ నున్నవి" యని పూర్వవాక్యమునందు బ్రహ్మమునకు ద్యులోకమాధారమని తెలియవచ్చుచున్నది. ప్రకృతవాక్యమందన్ననో, ద్యులోకము హద్దుగా వినబడుచున్నది. [ద్యులోకము హద్దనుటచే దానినతిక్రమించి యివతలికి రాదని తాత్పర్యము.]అందువలన

సిద్ధాంతీ : ఏవం ప్రాప్తే బ్రూమః. జ్యోతిరిహ బ్రహ్మ గ్రాహ్యం. కుతః? చరణాభిధానాత్; పాదాభిధానాదిత్యర్థః. పూర్వస్మిన్వాక్యే హి చతుష్పాద్బ్రహ్మ నిర్దిష్టం 'తావానస్య మహిమా అతో జ్యాయాగ్ంశ్చ పూరుషః,పాదోఽస్య సర్వభూతాని త్రిపాదస్యామృతం దివీ'త్యనేన మంత్రేణ. తత్ర యచ్చతుష్పదో బ్రహ్మణస్త్రిపాదమృతం ద్యుసంబంధరూపం నిర్దిష్టం తదేవేహ ద్యుసంబంధాన్నిర్దిష్టమితి ప్రత్యభిజ్ఞాయతే. తత్పరిత్యజ్య ప్రాకృతం

జ్యోతిఃశబ్దము ప్రకృతిసంబంధమగు తేజస్సుగనే గ్రహింపవలయును.

సిద్ధాంతి : పూర్వపక్షమిట్లు సంప్రాప్తముకాగా సిద్ధాంతమును చెప్పుచున్నాము. ఇచట జ్యోతిః శబ్దముచే బ్రహ్మనే

జ్యోతిః శబ్దము బ్రహ్మపరము

గ్రాహ్యము. ఏలనన చరణములు చెప్పబడుట వలన! చరణములన పాదములని యర్థము (1) కౌక్షేయ జ్యోతిర్విద్యా ప్రకరణమగు ఛాందోగ్యము "గాయత్రితో ననుగతమగు బ్రహ్మముయొక్క మహిమ అంతది. పురుషుడన్నచో ఆ జగత్తుకంటె గొప్పవాడు. ఈతని నాల్గవ భాగము సమస్త భూతములగుచున్నది. మిగిలిన మూడు పాదములు ద్యులోకమున అమృతమగుచున్నది" యని పలుకు (ఛాం.3-12-6) శ్రుతి పూర్వవాక్యమునందు బ్రహ్మము నాలుగు పాదములు గలిగియున్నట్లు నిర్దిష్టమగుచున్నది. ఏ బ్రహ్మము యొక్క మూడు పాదములు ద్యుసంబంధి రూపముగా నిర్దిష్టము లగుచున్నవో ఆ బ్రహ్మమే ప్రకృతమగు జ్యోతిర్వాక్యమునందు

జ్యోతిః కల్పయతః ప్రకృతహానాప్రకృతప్రక్రియే ప్రసజ్యేయాతాం. న కేవలం పూర్వవాక్యాజ్జ్యోతిర్వాక్య ఏవ బ్రహ్మానువృత్తిః. పరస్యామపి హి శాండిల్యవిద్యాయామనువర్తిష్యతే బ్రహ్మ. తస్మాదిహ జ్యోతిరితి బ్రహ్మ ప్రతిపత్తవ్యం. ।

యత్తూక్తం 'జ్యోతిర్దీప్యత' ఇతి చైతౌ శబ్దౌ కార్యే జ్యోతిషి ప్రసిద్ధావితి. నాయం దోషః. ప్రకరణాద్బ్రహ్మావగమే సత్యనయోశ్శబ్దయోరవిశేషకత్వాత్. దీప్యమానకార్యజ్యోతిరుపలక్షితే

ద్యులోకసంబంధముగ వినబడు జ్యోతిః శబ్దముచే నిర్దేశింపబడుచున్నది. అనగా నా బ్రహ్మమే జ్యోతిశ్శబ్దవాచ్యమగు తేజస్సని గుర్తింపబడుచున్నది. దానిని పరిత్యజించి ప్రకృతి సంబంధమగు జ్యోతిస్సును కల్పించుటచే ప్రకృతమును పరిత్యజించుటయు, అప్రకృతమును గ్రహించుటయునను రెండుదోషములు సంభవించును. (2) ఈ బ్రహ్మము జ్యోతిర్వాక్యమునందు అనుసరింపబడుటయేగాక తరువాత పదునాల్గవ ఖండలోని శాండిల్యవిద్యయందుగూడ ననుసరింపబడుచున్నది. అందువలన నిచట జ్యోతిశ్శబ్దముచే బ్రహ్మమే నిశ్చయింపతగినది.

జ్యోతిస్సు ప్రకాశించుచున్నది. యను' నీరెండు శబ్దములు కార్యరూపమగు తేజస్సునందు ప్రసిద్ధములను ప్రతివాది చెప్పినది యొకదోషము కాదు. ప్రకరణమునుబట్టి బ్రహ్మము నిశ్చయమగుచుండగా దానిని పరిహరించుటకు తగిన విశేషార్థకత్వ మీ శబ్దద్వయమున లేదు, ప్రకాశించుచున్నట్టియు కార్యరూపమగునట్టియు జ్యోతిస్సుచే నుపలక్షితమగు బ్రహ్మము నందుగూడ జ్యోతిశ్శబ్ద ప్రయోగము సంభవమగుచున్నది.

బ్రహ్మణ్యపి ప్రయోగసంభవాత్. 'యేన సూర్యస్తపతి తేజసేద్ధ' (తై.బ్రా.3-12-97) ఇతి చ మంత్రవర్ణాత్. యద్వా నాయం జ్యోతిశ్శబ్దశ్చక్షుర్వృత్తేరేవానుగ్రాహకే తేజసి వర్తతే. అన్యత్రాపి ప్రయోగదర్శనాత్. 'వాచైవాయం జ్యోతిషాస్తే' (బృ4-3-5), మనో జ్యోతిర్జుషతా'మితి చ. (తై.బ్రా1-6-3-3) తస్మాద్యద్యత్కస్యచిదవభాసకం తత్తజ్జ్యోతిశ్శబ్దేనాభిధీయతే. తథాసతి బ్రహ్మణోఽపి చైతన్యరూపస్య సమస్తజగదవభాసహేతుత్వాదుపపన్నో జ్యోతిశ్శబ్దః. 'తమేవ భాన్తమనుభాతి

జ్యోతిఃశబ్దార్థము

"ఏ తేజస్సుచే నుజ్జ్వలితుడై సూర్యుడు ప్రకాశించుచున్నాడో" అని శ్రుతి చెప్పుచున్నది. ఈ శ్రుతియందు తేజః శబ్దము బ్రహ్మమున కుపలక్షకముగ ప్రయోగింపబడుచున్నది. అట్లు గానిచో యీ జ్యోతిః శబ్దము చక్షుర్వ్యాపారమున కనుకూలమగు తేజస్సునందు మాత్రమే వర్తింప నవసరము లేదు. ఇతర స్థలములయందుగూడ బ్రహ్మపరమున నీ జ్యోతిశ్శబ్దప్రయోగము కాన్పించుచున్నది. 'ఈపురుషు డంధకారమున శబ్దరూపమగు తేజస్సుచే కూర్చొనుచున్నాడు.'" "నేతిని త్రాగువారికి మనస్సు ప్రకాశించును" అను స్థలములయందు జ్యోతిశ్శబ్దము వెలుగును జెప్పుటలేదు. దేనిని నేది యవభాసింపచేయునో అది దానికి జ్యోతిస్సని చెప్పబడుచున్నది. ఈవిధముగ చైతన్యాత్మకమగు బ్రహ్మము గూడ సమస్తజగత్తు నవభాసింపజేయుటచే, జ్యోతిశ్శబ్దమద్దానియం దుచితమే యగుచున్నది. "జగత్తంతయు ప్రకాశించుచున్న నా పరమేశ్వరుని ననుసరించియే ప్రకాశించుచు

సర్వం తస్య భాసా సర్వమిదం విభాతి' 'తం దేవా జ్యోతిషాం జ్యోతిరాయుర్హోపాసతే஽మృత'మిత్యాదిశ్రుతిభ్యశ్చ. ।

యదప్యుక్తం ద్యుమర్యాదత్వం సర్వగతస్య బ్రహ్మణో నోపపద్యత ఇతి, అతోఽభిధీయతే.—సర్వగతస్యాపి బ్రహ్మణ ఉపాసనార్థః ప్రదేశవిశేషపరిగ్రహో న విరుధ్యతే. ।

మధ్యవర్తి : ననూక్తం నిష్ప్రదేశస్య బ్రహ్మణః ప్రదేశవిశేషకల్పనా నోపపద్యత ఇతి. ।

సిద్ధాంతి : నాయం దోషః. నిష్ప్రదేశస్యాపి బ్రహ్మణ ఉపాధివిశేషసంబంధాత్ప్రదేశవిశేషకల్పనోపపత్తేః. తథాహి —

న్నది. అతనియొక్క కాంతిచే నీజగత్తంతయు ప్రకాశించుచున్నది." "దేవతలు దేశకాలాద్యపరిచ్ఛిన్నమగు బ్రహ్మము సూర్యాదులకును ప్రకాశకమనియు అమృతమనియు ఉపాసించుచున్నారు." ఈ మొదలగు శ్రుతులు బ్రహ్మముయొక్క జగత్సినభాసకత్వమును చూపుచున్నవి.

సర్వగతుడగు బ్రహ్మమునకు ద్యులోకము హద్దుగా చెప్పుట సరికాదని ప్రతివాది చెప్పినదానికిట్లు చెప్పుదుము. బ్రహ్మము సర్వగతమైనను ఉపాసనానిమిత్తము ప్రదేశవిశేషమును పరిగ్రహించుట విరుద్ధముకాదు.

మధ్యవర్తి : ప్రదేశములేని బ్రహ్మమునకు ప్రదేశవిశేషత్వమును కల్పించుట సరికాదని చెప్పబడినది గదా ?

సిద్ధాంతి : (3) ఇది యొకదోషము కాదు. బ్రహ్మము ప్రదేశములేనివాడయినను, ఉపాధివిశేషసంబన్ధమువలన

ఆదిత్యే చక్షుషి హృదయ ఇతి ప్రదేశవిశేషసంబంధీని బ్రహ్మణ ఉపాసనాని శ్రూయంతే. ఏతేన 'విశ్వతః పృష్ఠే'ష్విత్యాధారబహుత్వముపపాదితం. యదప్యేతదుక్తం ఔష్ణ్యఘోషానుమితే కౌక్షేయే కార్యే జ్యోతిష్యధ్యస్యమానత్వాత్పరమపి దివః కార్యం జ్యోతిరేవేతి తదప్యయుక్తం. పరస్యాపి బ్రహ్మణో నామాదిప్రతీకత్వవత్కౌక్షేయజ్యోతిఃప్రతీకత్వోపపత్తేః. 'దృష్టం చ శ్రుతం చేత్యుపాసీత' ఇతి తు ప్రతీకద్వారకం దృష్టత్వం శ్రుతత్వం చ భవిష్యతి. యదప్యుక్తమల్పఫలశ్రవణాన్న బ్రహ్మేతి తదప్యనుపపన్నం. న హి ఇయతే ఫలాయ బ్రహ్మాశ్రయణీయ. ఇయతే నేతి నియమే హేతురస్తి. యత్ర హి నిరస్తసర్వవిశేషసంబంధం పరం

బ్రహ్మమునకుపాధిచే పరిచ్ఛిన్నత్వము

ప్రదేశవిశేషకల్పనము సహేతుకమగుచున్నది. అదియెట్లన ఆదిత్యునియందు, చక్షుస్సునందు, హృదయమునందు అని ప్రదేశవిశేషసంబంధముగల బ్రహ్మోపాసనలు శ్రుతులలో కానవచ్చుచున్నవి. ప్రదేశవిశేషము చెప్పుటచే 'నన్నిటికంటెను యెక్కువయిన' అని ఆధారబహుత్వముగూడ అర్థబలముచే. సిద్ధమగుచున్నది. (4) ఉష్ణత్వముచేతను శబ్దముచేతను నూహింపబడుచున్న కార్యరూపమగు జాఠరాగ్నియందధ్యస్తమగుటచే పరబ్రహ్మజ్యోతిస్సుగూడ కార్యరూపమగు జ్యోతిస్సె కావలయునని ప్రతివాది చెప్పిన విషయముగూడ యుక్తముకాదు. ఉపాసనయందు బ్రహ్మమునకు నామాదులు ప్రతీకలయినట్లె జాఠరాగ్నిగూడ ప్రతీకయగుట సయుక్తికము. "జాఠరాగ్ని దృష్టముగాను శ్రుతముగాను ఉపాసింపవలయును"

బ్రహ్మాత్మనోపదిశ్యతే, తత్రైకరూపమేవ ఫలం మోక్ష ఇత్యవగమ్యతే. యత్ర తు గుణవిశేషసంబంధం ప్రతీకవిశేషసంబంధం వా బ్రహ్మోపదిశ్యతే, తత్ర సంసారగోచరాణ్యేవోచ్చావచాని ఫలాని దృశ్యంతే. 'అన్నాదో వసుదానో విదంతే వసు య ఏవం వేదే' (బృ4-4 24) త్యాద్యాసు శ్రుతిషు. యద్యపి న స్వవాక్యే కించిజ్జ్యోతిషో బ్రహ్మలింగమస్తి తథాపి పూర్వస్మిన్ వాక్యే దృశ్యమానం గృహీతవ్యం భవతి తదుక్తం సూత్రకారేణ—జ్యోతిశ్చరణాభిధానాదితి.।

అని దృష్టత్వము శ్రుతత్వము బ్రహ్మోపాసనకు ప్రతీకద్వారము లగుచున్నవి. (5) అల్పఫలదాయకమగుటచే జ్యోతిస్సు బ్రహ్మ కానేరదను వాదముగూడ సరికాదు. బ్రహ్మమింత ఫలమునకు ఆశ్రయణీయమను నియమము లేదు. సర్వవిశేష సంబంధము తొలగింపబడి పరబ్రహ్మ స్వస్వరూపమగు నాత్మ యని యుపదేశింపబడినచోట మోక్షమను నేకరూపఫలము తెలియబడుచున్నది. గుణవిశేషముతోగాని ప్రతీకవిశేషముతో గాని సంబంధముగలిగి బ్రహ్మము ఉపదేశింపబడినపుడు, న్యూనాధిక భేదములు గల సాంసారిక ఫలములు కాన్పించుచున్నటుల "ఈరీతిగా నెవ్వడు ఉపాసించుచున్నాడో అతడు పుష్కలమగు నన్నమును దినువాడును ధనము నిచ్చువాడునై ధనమును పొందును" అను మొదలగు శ్రుతులు చెప్పుచున్నవి.

(6) జ్యోతిర్వాక్యమునందు బ్రహ్మలింగము లేదను పూర్వపక్షమునకు సమాధానము. స్వవాక్యమునందు బ్రహ్మ లింగము కాన్పింపకున్నను, పూర్వవాక్యమునందు కాన్పించు

మాధ్యమికః : కథం పునర్వాక్యాంతరగతేన బ్రహ్మ సన్నిధానేన జ్యోతిశ్శ్రుతిః స్వవిషయాచ్ఛక్యా ప్రచ్యావయితుం?

సిద్ధాంతీ : నైష దోషః. అథ 'యదతః పరో దివో జ్యోతి'రితి ప్రథమతరపఠితేన యచ్ఛబ్దేన సర్వనామ్నా ద్యుసంబంధాత్ప్రత్యభిజ్ఞాయమానే పూర్వవాక్యనిర్దిష్టే బ్రహ్మణి స్వసామర్థ్యేన పరామృష్టే సత్యర్థాజ్జ్యోతిశ్శబ్దస్యాపి తద్విషయత్వోపపత్తేః. తస్మాదిహ జ్యోతిరితి బ్రహ్మ ప్రతిపత్తవ్యం.

బ్రహ్మలింగ మిచట గ్రహింపవలెను. ఈ విషయమె జ్యోతిశ్చరణాభిధానాత్ అను సూత్రమునందు సూత్రకారులచే వ్యాఖ్యానింపబడినది,

మాధ్యమికుడు : వాక్యాంతరగతమగు బ్రహ్మముయొక్క సన్నిధాన మాత్రమున జ్యోతిః శ్రుతికి స్వీయమగు నర్థమును పరిత్యజించి మఱియొక అర్థము నెట్లు గ్రహింప శక్యము?

సిద్ధాంతి : ఇది దోషముకాదు. యదతః పరోదివో జ్యోతిః అను వాక్యమునందు మున్ముందు పఠింపబడిన సర్వనామమగు యత్-ఏ అను శబ్దముచే "తావానస్యమహిమా" (12-6) అను వాక్యమున చెప్పబడిన బ్రహ్మము ద్యుదివి సంబంధములచే గుర్తింపబడుచున్నది, అర్థబలముచే జ్యోతిః శబ్దముకూడ బ్రహ్మవిషయమగుట యుక్తిసిద్ధమగుచున్నది. అందువలన ఇచట జ్యోతిఃశబ్దము బ్రహ్మపరముగా సిద్ధమగుచున్నది. 24

అ॥ "గాయత్రీ వా ఇదం సర్వం భూతం యదిదంకించ" యనువాక్యము గాయత్రీ ఛందస్సునుమాత్రము చెప్పుచున్న

ఛందోభిధానాన్నేతిచేత్ న తథా చేతోఽర్పణ నిగదాత్తథాహి దర్శనాత్. (సూ. 25)

అథ యదుక్తం పూర్వస్మిన్నపి వాక్యే న బ్రహ్మాభిహితమస్తి 'గాయత్రీ వా ఇదగ్ సర్వం భూతం యద్భిదం కించే'తి (ఛాం 3-12-1) గాయత్ర్యాఖ్యస్య ఛందసోఽభిహితత్వాదితి, తత్పరిహర్తవ్యం. కథం పునశ్ఛందోఽభిధానాన్న బ్రహ్మాభిహితమితి శక్యతే వక్తుం, యావతా 'తావానస్య మహిమే' త్యేతస్యామృచి చతుష్పాద్బ్రహ్మ దర్శితం.

దను పూర్వపక్షమునకు తరువాత సూత్రమున సమాధానము చెప్పబడుచున్నది.

గాయత్రీ వా ఇదగ్ం సర్వం అను వాక్యమునందు గాయత్రీశబ్దముచే ఛందః అభిధానాత్ = గాయత్రీ ఛందస్సు చెప్పబడుటవలన న ఇతిచేత్ = బ్రహ్మము చెప్పబడుట లేదంటివేని న = అది సరికాదు, చేతః అర్పణ నిగదాత్ = గాయత్రి ననుసరించు బ్రహ్మమునందు బుద్ధి సమర్పణము చెప్పబడుటవలన. తథాహి = ఇట్టి విధానము దర్శనాత్ = స్థలాంతరముల కాన్పించుచుండుటవలన.

"గాయత్రీ వా ఇదం సర్వం భూతం యదిదం కించ" యను వాక్యమునందు గాయత్రి యను నామముతో బరగు ఛందోవిశేషము చెప్పబడుటవలన పూర్వవాక్యమునందు గూడ బ్రహ్మము చెప్పబడియుండలేదను పూర్వపక్షవాదమును పరిహరింపవలసియున్నది. ఛందస్సని చెప్పుటచేత బ్రహ్మము

పూర్వపక్షీ: నైతదస్తి. 'గాయత్రీ వా ఇదగ్ం సర్వం భూత' మితి గాయత్రీముపక్రమ్య తామేవ భూతపృథివీశరీరహృదయవాక్ప్రాణప్రభేదైర్వ్యాఖ్యాయ 'సైషా చతుష్పదా షడ్విధా గాయత్రీ తదేతదృచాభ్యనూక్తం తావానస్య మహిమే' తి తస్యామేవ వ్యాఖ్యాతరూపాయాం గాయత్ర్యాముదాహృతో మన్త్రః కథమకస్మాద్బ్రహ్మ చతుష్పాదభిదధ్యాత్. యో ఽపి తత్ర

చెప్పబడలేదని యనుటకెట్లు శక్యము? ఏలనన్న "తావానస్య మహిమా"యను ఋక్కునందు చతుష్పాత్తగు బ్రహ్మము చూపబడినది.

పూర్వపక్షి: పై వాక్యమున నీ బ్రహ్మ ముదాహరింపబడలేదు. ఛాందోగ్యము 3-12-1 మంత్రమునందు "ఇదియంతయు గాయత్రియని" ప్రారంభము చేయబడి ఆ గాయత్రియే 1వ ఋక్కున భూతము వాక్కు. 2వ ఋక్కున, పృథివి, 3వ ఋక్కున శరీరము, 4వ ఋక్కున హృదయప్రాణములు అను ప్రభేదములచే వ్యాఖ్యానము చేయబడినది. 5వ ఋక్కున "ఆ యా గాయత్రియె నాలుగుపాదములు భూతవాగాది నాలుగు భేదములు గలదిగా వర్ణింపబడినది. ఈ ఋక్కుల ననుసరించియే "తావానస్య మహిమా" దీని మహిమ ఇంతటిది యని 6వ ఋక్కునందు చెప్పబడినది. ఇట్లుదాహరింపబడిన మంత్ర మాకస్మికముగ చతుష్పాత్తగు బ్రహ్మము నెట్లు చెప్పును? 3-12-5,6 ఋక్కునం దుదహా

పూర్వపక్షవ్యాఖ్యానము

'యద్వై తద్బ్రహ్మే' (ఛాం3-12-5) తి బ్రహ్మశబ్దః. సోఽపి 'ఛందసః ప్రకృతత్వాచ్ఛందో విషయ ఏవ. 'య ఏతామేవం బ్రహ్మోపనిషదం వేదే' (ఛాం 3-11-3) త్యత్ర హి వేదోపనిషదమితి వ్యాచక్షతే. తస్మాచ్ఛందోఽభిధానాన్న బ్రహ్మణః ప్రకృతత్వమితి చేత్.

సిద్ధాంతీ : నైష దోషః. 'తథా చేతోఽర్పణనిగదాత్'. తథా గాయత్ర్యాఖ్యఛందోద్వారేణ తదనుగతే బ్రహ్మణి చేతసోఽర్పణం చిత్తసమాధానమనేన బ్రాహ్మణవాక్యేన నిగద్యతే — 'గాయత్రీ వా ఇదగ్ం సర్వ'మితి న హ్యక్షరసన్నివేశమాత్రాయా

రింపబడిన బ్రహ్మశబ్దముగూడ ప్రకరణమునుబట్టి ఛన్దోవిషయమే యగును. 3 – 11 – 3 మంత్రమునందు మధు విద్యా సందర్భమున 'ఎవడు దీనిని వేదోపనిషత్తుగ తెలిసికొనునో యని' బ్రహ్మము వేదరహస్యముగ చెప్పబడినది. ఆరీతిగనే బ్రహ్మశబ్ద మిచట వేదపరముగ గ్రహింపనగును. అందువలననిచటగూడ 'గాయత్రీ వా ఇదగ్ం సర్వం' అనువాక్యము ఛంధస్సును చెప్పుచున్నది గాని బ్రహ్మను ప్రకృతముగ చెప్పుట లేదు.

సిద్ధాంతి : ఇదియొక దోషముకాదు. గాయత్రియను ఛందస్సుద్వారా దాని ననుసరించియున్న బ్రహ్మమునందు చిత్తసమర్పణమనగా చిత్తము నాబ్రహ్మయం దుంచుటయని 'గాయత్రీ వా ఇదం సర్వం' యను వ్యాఖ్యాన వాక్యముచే చెప్పబడుచున్నది. అక్షరముల కూర్పుమాత్రమగు గాయత్రీ ఛందస్సునకు ఈ ప్రపంచమంతయు గాయత్రియేయని సర్వాత్మకత్వము చెప్పసంభవముగాదు. అందువలన' గాయత్రియను

గాయత్ర్యాస్సర్వాత్మకత్వం సంభవతి. తస్మాద్యద్గాయత్ర్యాఖ్య వికారేణానుగతం జగత్కారణం బ్రహ్మ నిర్దిష్టం తదిహ సర్వ 'మిత్యుచ్యతే. యథా 'సర్వం ఖల్విదం బ్రహ్మే'తి. (ఛాం 3-14-1) కార్యం చ కారణాదవ్యతిరిక్తమితి వక్ష్యామః. 'తదనన్యత్వమా రంభణశబ్దాదిభ్యః' (సూ 2-1-14) ఇత్యత్ర తథాన్యత్రాపి వికార ద్వారేణ బ్రహ్మణ ఉపాసనం దృశ్యతే 'ఏతం హ్యేవ బహ్వృ చామహత్యుక్థే మీమాగ్ంసంతే ఏతమగ్నావధ్వర్యవ ఏతం మహా

పేరుగల యొకవికారము ననుసరించి జగత్కారణమగుచున్న బ్రహ్మమిచట "ఇది అంతయు అని" చెప్పబడుచున్నది. 'ఇది యంతయు బ్రహ్మమే యని' ఛాం 3-14-1 మంత్రమున చెప్ప బడినట్లే గాయత్రీరూపమున ప్రపంచమునకు బ్రహ్మత్వమిచట చెప్పబడుచున్నది. కార్యమగు నీజగత్తంతయును కారణమగు బ్రహ్మముకంటె వేరుగాదని రాబోవు 2-1-14 సూత్రము నందు ప్రదర్శింపబోవుచున్నాము. ఈవిధముగ నితరస్థలముల గూడ వికారముఖమున బ్రహ్మోపాసనము కాన్పించుచున్నది. "ఋగ్వేదులీ బ్రహ్మమును గొప్పదగు ఉక్థమునం దుపాసించు చున్నారు; యజుర్వేదులు అగ్నియందును, సామవేదులు మహావ్రతమునందు నీబ్రహ్మము నుపాసించుచున్నారను" వాక్య ముచే బ్రహ్మము వికారముఖమున నుపాస్యమగుచున్నదని యితరస్థలములయందుగూడ కాన్పించుచున్నది. అందువలన పూర్వవాక్యమునందు ఛందస్సు చెప్పబడుచున్నను, నిజముగా చతుష్పాత్తగు బ్రహ్మమే నిర్దిష్టమగుచున్నది. ఆ బ్రహ్మమే మరియొకవిధమగు నుపాసనమును బోధించుటకుగాను జ్యోతి ర్వాక్యమునందు పరామర్శింపబడుచున్నది.

ప్రతిచ్ఛందోగాః' (ఐ ఆ 3-2-3) ఇతి. తస్మాదస్తి ఛందోభిధానేఽపి పూర్వస్మిన్ వాక్యే చతుష్పాద్బ్రహ్మ నిర్దిష్టం. తదేవజ్యోతిర్వాక్యేఽపి! పరామృశ్యతే ఉపాసనాంతరవిధానాయ ॥

అపర ఆహ—సాక్షాదేవ గాయత్రీశబ్దేన బ్రహ్మ ప్రతిపాద్యతే సంఖ్యాసామాన్యాద్యథా గాయత్రీ చతుష్పదా షడక్షరైః

అ॥ పూర్వవాక్యమున బ్రహ్మలింగము కాన్పించుట లేదను నాక్షేపణమున కచటనున్న గాయత్రీశబ్దము బ్రహ్మ లింగమని సిద్ధాంతముచేసిరి. ఆవాక్యము సాక్షాత్తుగ బ్రహ్మ మును బోధించుచున్నదియని మఱికొందఱి యభిప్రాయమును స్వాభిప్రాయమున కుపోద్బలకముగ నిచట బొందుపరచు చున్నారు.

సంఖ్యాసామాన్యముచే గాయత్రీశబ్దమిచట సాక్షాత్తుగ బ్రహ్మము నుపపాదించుచున్నదని యిచట కొందరు తలంచుచున్నారు. గాయత్రి ఆరేసి యక్షరములుగల నాలుగు పాదములతో నొప్పుచున్నది. అటులనే బ్రహ్మముగూడ నాలుగుపాదములు గలిగియున్నది. ఈవిధముగ నితర స్థలముల యందుగూడ ఛందస్సును తెలియచేయు శబ్దము సంఖ్యా సామ్యముచే మఱియొక యర్థమును బోధించుట కుపయోగింపబడుట కాన్పించుచున్నది. అది యెట్లన, ఒకభాగమగు నయిదును మఱియొకభాగమగు నయిదును కలిసి పదియగుటంజేసి పదియను నాసమూహము కృతమను సంజ్ఞచే బరగుచున్నదని చాందోగ్య సంవర్గవిద్యయం దుపక్రమించి ఆకృతమనునది అన్నమును తిను విరాట్ఛందస్సని చెప్పబడుచున్నది.

పాదైః తథా బ్రహ్మ చతుష్పాత్. తథాన్యత్రాపి ఛందోభిధాయీ శబ్దోఽర్థాంతరే సంఖ్యాసామాన్యాత్ప్రయుజ్యమానో దృశ్యతే. తద్యథా—'తేవా ఏతే పంచాన్యే దశ సంత స్తత్కృత' మిత్యుపక్రమ్యాహ 'సైషా విరాడన్నాదీ' తి. (ఛాం4-3-8) అస్మిన్ పక్షే బ్రహ్మైవాభిహితమితి నఛందోఽభిధానం. సర్వథాప్యస్తి పూర్వస్మిన్ వాక్యే ప్రకృతం బ్రహ్మేతి ।

[వాయు, అగ్ని, సూర్య, చంద్ర, జల, (ప్రాణ, వాక్, చక్షుః శ్రోత్ర) మనస్సులను పది కలసి కృతమని పేరు. విరాట్ ఛందస్సునందు పదియక్షరములుగలవు.] కృతమునకును విరాట్ఛందస్సుకును పదియను సంఖ్య సమానమగుటచే కృతమే విరాట్టని చెప్పబడుచున్నది. [వాయ్వాదులయం దీవిధమున కృతత్వము విరాట్త్వముగూడ ధ్యేయమగుచున్నది. విరాట్త్వధ్యానముచే నుపాసకునికి సర్వ మన్నమగుచున్నది. కృతత్వధ్యానముచే నన్నాదుడగుచున్నాడు.] అటులనే గాయత్రీ ఛందస్సునకు బ్రహ్మమునకు చతుఃసంఖ్యా సామ్యముచే ఛందస్సును చెప్పు గాయత్రీశబ్దము బ్రహ్మమును గౌణముగా దెలియచేయుచున్నదని యన్యులవ్యాఖ్యానము. ఇట్లు గాయత్రీ వా ఇదగ్ంసర్వం అను వాక్యమును బ్రహ్మపరముగా గ్రహించినచో, బ్రహ్మమె చెప్పబడునుగాని ఛందస్సు చెప్పబడదు. ఏ పక్షమునం దయినను ప్రకృతమగు బ్రహ్మము పూర్వవాక్యమున గ్రహింపబడుచున్నది. 25

అ॥ పూర్వోదితమగు గాయత్రీ వాక్యమునందు బ్రహ్మమె నిర్దేశింపబడుచున్న దనుటకు రాబోవుసూత్రమున మఱియొక కారణమును చూపుచున్నారు.

భూతాదిపాదవ్యపదేశోపపత్తేశ్చైవమ్ (సూ. 26)

ఇతశ్చైవమభ్యుపగంతవ్యమస్తి పూర్వస్మిన్ వాక్యే ప్రకృతం బ్రహ్మేతి యతో భూతాదీన్ వ్యపదిశతి శ్రుతిః. భూతపృథివీశరీరహృదయాని హి నిర్దిశ్యాహ —'సైషా చతుష్పదా షడ్విధా గాయత్రీ'తి న హి బ్రహ్మానాశ్రయణే కేవలస్య ఛందసో భూతాదయః పాదా ఉపపద్యంతే. అపి చ బ్రహ్మానాశ్రయణే నేయమృక్సంబధ్యేత 'తావానస్య మహిమే' తి. అనయా హి ఋచా స్వరసేన బ్రహ్మైవాభిధీయతే 'పాదోఽస్య సర్వా భూతాని త్రిపాదస్యామృతం దివీ'తి (ఛాం3-12 5) సర్వాత్మ

చెప్పబోవు కారణముచే గూడ పూర్వవాక్యమునందు బ్రహ్మమే ప్రకృతమని అంగీకరిరిపతగియున్నది. ఆవాక్యము భూతములను పాదములుగా నుదాహరించుచున్నది. భూతములు, పృథివి, శరీరము, హృదయములను వానిని ముందు నిర్దేశించి ఆ యీ గాయత్రి నాలుగు పాదములు ఆరువిధములు కలిగియున్నట్లావాక్యము పల్కుచున్నది. (1) బ్రహ్మముతో సంబంధములేక కేవల ఛందోమాత్ర మగు గాయత్రికి భూతములు పాదములుగా నుండనేరవు. (2) మఱియు బ్రహ్మము నాశ్రయింపనిచో 'తావానస్య మహిమా' యని మహిమబోధకమగు శ్రుతికి సంబంధము కుదరదు. (3) ఋక్కు స్వార్థముచేతనే బ్రహ్మమును తెలియజేయుచున్నది. "ఈ భూతములన్నియు సద్దాని నాల్గవపాదము. మిగిలిన మూడుపాదములు ద్యులోకమున నున్నవి. అవి యమృతము" అని గాయత్రియొక్క సర్వాత్మ

తోవపత్తేః పురుషసూక్తేఽపీయమృక్ బ్రహ్మపరతయైవ సమామ్నాయతే, స్మృతిశ్చ బ్రహ్మణ ఏవంరూపతాం దర్శయతి —"విష్టభ్యాహ మిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్"ఇతి. (గీ 10-42) యద్వై తద్బ్రహ్మ' (ఛాం3-12-) ఇతి చ నిర్దేశః. ఏవం సతి ముఖ్యార్థ ఉపపద్యతే. 'తే వా ఏతే పంచ బ్రహ్మ పురుషా' ఇతి చ 'హృదయస్యైషిషు బ్రహ్మపురుష'ఇతి శ్రుతిః బ్రహ్మ సంబంధితాయాం వివక్షితాయాం సంభవతి. తస్మాదస్తి పూర్వస్మిన్ వాక్యే బ్రహ్మ ప్రకృతం. తదేవ బ్రహ్మ జ్యోతిర్వాక్యే ద్యుసంబంధాత్ప్రత్యభిజ్ఞాయమానం పరామృశ్యత ఇతి స్థితమ్।

త్వము చెప్పబడుచున్నది. (4) పురుషసూక్తమునందుగూడ నీఋక్కు బ్రహ్మపరముగఁ బఠింపబడుచున్నది. "నేను పరిదృశ్యమానమగు నిజగత్తునంతయు నొకకళచే విస్తారముగ నరికట్టియున్నాను" అను గీతావాక్యము బ్రహ్మముయొక్క యిట్టి స్వరూపమునే బోధించుచున్నది. 'ఏది కలదో అది నిశ్చయముగా బ్రహ్మమే' యనువాక్యమున కిట్టిస్థితిలో ముఖ్యార్థమే గ్రహింపనగును. హృదయమునందలి పంచద్వారములు పంచ బ్రహ్మపురుషులని హృదయద్వారపాలకోపాసనమునందు వినబడు బ్రహ్మపురుషశ్రుతి బ్రహ్మసంబంధము చెప్పినపుడే సార్థకమగును. అందువలన పూర్వవాక్యమునందు బ్రహ్మమె ప్రకృత మగుచున్నది. ఆ బ్రహ్మమె జ్యోతిర్వాక్యమునందు ద్యుసంబంధముచే గుర్తింపబడి పరామర్శింపబడుచున్నది యనుట స్పష్టమగుచున్నది.

ఉపదేశభేదాన్నేతి చేన్నో భయస్మిన్నప్యవిరోధాత్ ॥ (సూ. 27)

యదప్యేతదుక్తం పూర్వత్ర 'త్రిపాదస్యామృతం దివి' ఇతి సప్తమ్యా ద్యౌరాధారత్వేనోపదిష్టా, ఇహ పునః 'అథ యదతః పరో దివో జ్యోతిర్దీప్యత' ఇతి పంచమ్యా మర్యాదాత్వేన, తస్మాదుపదేశభేదాన్న తస్యేహ ప్రత్యభిజ్ఞానమస్తీతి తత్పరిహర్తవ్యం. అత్రోచ్యతే—నాయం దోషః, ఉభయస్మిన్నప్యవిరోధాత్. ఉభయస్మిన్నపి సప్తమ్యంతే పంచమ్యంతే చోపదేశే న ప్రత్యభిజ్ఞానం విరుధ్యతే. యథా లోకే వృక్షాగ్రేణ సంబద్ధోఽపి శ్యేన ఉభయథోపదిశ్యమానో దృశ్యతే. వృక్షాగ్రే శ్యేనో వృక్ష

అ॥ 24-వ సూత్రమున పూర్వపక్షము చివర బ్రహ్మమునకు ద్యులోకమాధారముగాను, హద్దుగాను గూడ చెపబడుట పరస్పర విరోధము కాన్పించుచున్నది గనుక జ్యోతిస్సు బ్రహ్మతేజస్సు గానేరదని చెప్పబడిన యాక్షేపణకు సమాధానము చెప్పవలసియున్నది. అందుకు తరువాత సూత్రమారంభింపబడుచున్నది.

'త్రిపాదస్యామృతం దివి' అను వాక్యమునందు బ్రహ్మముయొక్క పాదత్రయము బ్రహ్మాండాన్తర్వర్తి యనియు, 'అథ యదతః పరో దివో జ్యోతిర్దీప్యతే' అను వాక్యమునందు బ్రహ్మాండమున కుపరిభాగవర్తి యనియు నిట్టుల ఉపదేశ భేదాత్ = ఉపదేశమునందు కాన్పించు పరస్పర భేదమువలన న = ఈ రెండు వాక్యములు ప్రమాణ

గ్రాత్పరతశ్శ్యేన ఇతి చ. ఏవం దివ్యేవ సద్బ్రహ్మ దివః పరమిత్యుపదిశ్యతే. అపర ఆహ-యథా లోకే వృక్షాగ్రేణాసంబద్ధోఽపి శ్యేన ఉభయథోపదిశ్యమానో దృశ్యతే వృక్షాగ్రే శ్యేనో వృక్షాగ్రాత్పరతశ్శ్యేన ఇతి చ, ఏవం దివః పరమపి సద్బ్రహ్మ దివీత్యు

ములు కావు. ఇతి చేత్ = అని అంటివేని, న = అది సరి కాదు. ఉభయస్మిన్ అపి = ఈ రెండింటియందును, అవిరోధాత్ = విరోధము లేకుండుటవలన.

'త్రిపాదస్యామృతం దివి' అను వాక్యమునందలి దివి = ద్యులోకమునందు అను సప్తమీవిభక్తిచేత బ్రహ్మ మూడుపాదములకు ద్యులోక మాధారముగ చెప్పబడుచున్నది. "యదతః పరో దివః" అను వాక్యమునందలి దివః పరః = ద్యులోకమునకంటె నూర్ధ్వమున యని పంచమీవిభక్తిచేత మేరయు నిర్దేశింపబడుచున్నది. కనుక నుభయస్థలముల చెప్పబడు బ్రహ్మమొకటియేయని చెప్ప శక్యముకాదను పూర్వపక్షవాదము పరిహరింపవలసియున్నది. ఇందుకిట్లు చెప్పెదము. ఈ రెండువాక్యములకు విరోధము లేకుండుటవలన నిది యొక దోషముకాదు.

అమృతం దివి, పరోదివః అనునవి రెండు నొకే బ్రహ్మను చెప్పుచున్నవి

షష్ఠీవిభక్తిచేతను సప్తమీవిభక్తిచేత గుర్తింపబడు దానియందు విరోధము సంభవించుటలేదు. వృక్షాగ్రముతో సంబంధముగల డేగ వృక్షాగ్రమునందున్న డేగయని సప్తమీవిభక్తిచేతను వృక్షాగ్రముకంటె నవతలయున్న డేగ యని

పదిశ్యతే. తస్మాదస్తి పూర్వనిర్దిష్టస్య బ్రహ్మణ ఇహ ప్రత్యభిజ్ఞానం. అతః పరమేవ బ్రహ్మ జ్యోతిశ్శబ్దమితి సిద్ధం ।

పంచమీవిభక్తిచేతనుగూడ చెప్పుదుము. [బల్లమీదనున్న పుస్తకము దానినాధారముచేసికొని దానియందుండుటచే బల్లయందున్నది యని సప్తమ్యర్థము దానికంటెపైన నుండుటచే బల్లకంటె పైనున్నదియని పంచమ్యర్థముగూడ వర్తించుచున్నది.] అటులనే బ్రహ్మము ద్యులోకమునందుండుటచే సప్తమీ విభక్తిచేతను దానికంటె నుపరిభాగమునందుండుటచే పంచమీ విభక్తిచేతను ఇటుల నుభయవిభక్తులచే నుపదేశింపబడుచున్నది.

ఇచట డేగకు వృక్షాగ్రముతో సంబంధములేకున్నను వృక్షాగ్రమునందున్నట్లును వృక్షాగ్రముకంటె పరముగా నున్నట్లుగూడ కొందరనుచున్నారు. ఈ విధముగనే ద్యులోకమునకు పరముగానున్న బ్రహ్మము ద్యులోకమునందున్నటుల చెప్పబడుచున్నది. కనుక పూర్వనిర్దిష్టమగు బ్రహ్మమె యిచట గుర్తింపబడుచున్నది. అందువలన పరబ్రహ్మ జ్యోతిః శబ్దముచే ప్రసిద్ధమగుచున్నది. 27

అధికరణ సంక్షేపార్థము. జ్యోతిశ్శబ్దము ఆదిత్యాది తేజస్సునందు సుప్రసిద్ధముగ కాన్పించుటచేతను, బ్రహ్మతేజస్సునకు ద్యులోకము హద్దుగా వినబడుటచేతను, అనుభవార్థము ప్రకృతమగు తేజస్సు ఉపాస్యమగుటచేతను, ఆధారబహుత్వమును చెప్పుశ్రుతి ఆదిత్యాదితేజస్సునందు యెక్కువ యుక్తమగుటచేతను, నీ తేజస్సుమాత్ర ముపాస్యముగాని బ్రహ్మతేజస్సుపాస్యము కాకుండుటచేతను, ఇట్టియుపాసనమున కల్పఫలము చెప్పబడుటచేతను, జ్యోతిశ్శబ్దము వినుపించు వాక్యమునందు గాని అంతకు పూర్వవాక్యమునందుగాని బ్రహ్మలింగము లేవియు కాన్పించకుండుట చేతను, బ్రహ్మ తేజస్సునకు ద్యులోకము హద్దుగా వినబడుచుండుటచేతను, నిచట వినబడు జ్యోతిస్సు ప్రకృతిసంబంధమగు తేజస్సగుచున్నదిగాని బ్రహ్మతేజస్సు కానేరదని పూర్వపక్షము ప్రతిపాదింపబడినది. ఇందుకు సిద్ధాంతి సమాధానము చెప్పుచున్నాడు.

జ్యోతిశ్శబ్దము ఆదిత్యాది తేజః పరమనుటకు పూర్వపక్ష హేతుసంక్షేపము.

సిద్ధాంతార్థము – తావానస్య మహిమా యను వాక్యమునందు నిర్దిష్టమగు బ్రహ్మమే యిచట జ్యోతిశ్శబ్దముచే నుపపాదింపబడుచున్నది. ఈబ్రహ్మమె శాండిల్యవిద్యయం దుపపాదింపబడినది. జ్యోతిశ్శబ్దమున కొకదాని నవభాసింపచేయునది యనియర్థము. ఉపాసనానిమిత్తము బ్రహ్మమునకు ప్రదేశవిశేషము చెప్పవచ్చును. ఆదిత్య, చక్షుర్హృదయముల యందు బ్రహ్మోపాసనలు వినవచ్చు

చున్నవి. ఉష్ణత్వాదులు నామాదులవలె ప్రతీకగా గ్రహింపబడుచున్నవి. బ్రహ్మోపాసన ఫలమునకు అల్పత్వ బహుత్వ భేదనియమము లేదు. ఉపాసనా విశేషముచే సాంసారిక ఫలభేదము కలుగును. పూర్వవాక్యమునందు బ్రహ్మలింగము కాన్పించుచున్నది. తావానస్య మహిమా యను వాక్యమునందలి బ్రహ్మమె యిచట జ్యోతిః శబ్దముచే ననుగృహీతమగుచున్నది. పూర్వవాక్యమునందు బ్రహ్మలింగము లేదనశక్యముకాదు. మనస్సును నిలిపి ధ్యానము సేయుటకు గాయత్రీ ఛందస్సురూపమున జగత్కారణమగు బ్రహ్మము నిర్దిష్టమగుచున్నది. వికారరూపమున బ్రహ్మోపాసన మనేకస్థలముల కాన్పించుచున్నది. ఈవాక్యమునందలి గాయత్రీశబ్దము చతుః సంఖ్యాసామ్యముచే బ్రహ్మమును సాక్షాత్తుగా చెప్పుచున్నట్లు కొందరు తలంచుచున్నారు. ఎట్లైనను పూర్వవాక్యముచే బ్రహ్మమె నిర్దిష్టమగుచున్నది.

ఛందోరూపమగు గాయత్రికి నాలుగు పాదములు మొదలగునవి చెప్పబడుచున్నవి. బ్రహ్మసంబంధములేక కేవల గాయత్రీ ఛందస్సున కివి సంభవముకాదు. అట్టిసంబంధము లేక కేవలఛందస్సునకు మహిమగూడ సాధ్యముకాదు. గాయత్రియొక్క సర్వాత్మత్వము చెప్పబడుటచే త్రిపాదమునకు స్వార్థముగూడ బ్రహ్మమునే తెలియచేయుచున్నది. పురుషసూక్త గీతావాక్యములుగూడ నీయర్థమునే పలుకుచున్నవి.

(11) ప్రతర్దనాధికరణమ్ (సూ. 28-32)

ప్రతర్దనాధికరణము

అ॥ దివోదాసుని కుమారుడగు ప్రతర్దనుడను నొక రాజు అశ్వమేధాది క్రతువుల నాచరించి యింద్రునికడ కేగ నతడు నీకిచ్చవచ్చిన వరమునొకదానిని గోరుము, దానిని నేను నీకిచ్చెదనని యతడానతి నిచ్చెను, ''మనుజుని కెయ్యది హితతమమైనో నద్దాని ననుగ్రహింపుడని ప్రతర్దనుడు బల్కనాతనికి నింద్రుడు చేసిన యుపదేశ వాక్యము లీయధికరణమున విచార్యములుగ గ్రహింపబడుచున్నవి. ఇంతవరక నన్యథా సిద్ధమగు తాత్పర్యమును బోధించు బ్రహ్మలింగములచే అంతః, ఆకాశ, ప్రాణ, జ్యోతిఃశబ్దములు బ్రహ్మపరములని నిర్ధారణము చేయబడినవి. ప్రతర్దనన కింద్రుడు చేసిన యుపదేశవాక్యములో ననేక పదములచే ననేకలింగములు కాన్పించుచుండుటవలన దేనివలన ముఖ్యఫలము కలుగు చున్నదను సందేహమును వారించుటకుగా నీ ప్రకరణ మారంభింపబడుచున్నది.

విషయవాక్యము 'ప్రాణోఽస్మిప్రజ్ఞాత్మా' (కౌ3-1,2,3)

విశయము. ఇచటి ప్రాణశబ్దము వాయుపరమా లేక ఇంద్రపరమా లేక జీవపరమా! లేక బ్రహ్మపరమా!

పూర్వపక్షము : వాయుపరము;

సిద్ధాంతము : పరబ్రహ్మపరము.

ప్రాణస్తథానుగమాత్ (28)

అస్తి కౌషీతకీబ్రాహ్మణోపనిషది ఇంద్రప్రతర్దనాఖ్యాయికా—'ప్రతర్దనో హ వై దైవోదాసిరింద్రస్య ప్రియం ధామోపజగామ యుద్ధేన చ పౌరుషేణ చే' త్యారభ్యామ్నాతా. తస్యాం శ్రూయతే—'స హోవాచ ప్రాణోఽస్మి ప్రజ్ఞాత్మా తం మామాయురమృతమిత్యుపాస్స్వే' తి. తథోత్తరత్రాపి 'అథ ఖలు ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మేదం శరీరం పరిగృహ్యోత్థాపయతీ'తి.(కౌ 3.1.3)

అవలోకనీయములగు శ్రుతివాక్యములు —

కౌషీ 3–1,2,3; కౌషీ 3–8; శ్వేత 3–8; ముం 2-2–8 బృహ 3–8–8. బృహ 2–5–19; బృహ 1–3–10; ప్ర 2–3; కాఠ 2–5–5. కే.1–4; ఛాం 3–14-2;

ప్రాణః = విషయ వాక్యమునందలి ప్రాణశబ్దము బ్రహ్మపరము. ప్రకరణమునకాన్వించు లింగములచే తథా = ఆవిధముగ అనుగమాత్ = గ్రహింపబడుటవలన;

కౌషీతకీ బ్రాహ్మణమునందు ఇంద్రప్రతర్దనుల గూర్చి ఆఖ్యాయిక యొకటి కలదు. "దివోదాసుని కుమారుడగు ప్రతర్దనుడను నొక ప్రసిద్ధరాజు యుద్ధమునందలి పరాక్రమముతో నింద్రుని ప్రియస్థానమగు స్వర్గమునకుం బోయెను." అనువాక్యముతో నా ఆఖ్యాయిక అరంభమగుచున్నది. అందిట్లు చెప్పబడియున్నది. "నేను ప్రాణమును ప్రజ్ఞాన స్వరూపుడను అయితిని. అట్టినన్ను ఆయుఃస్వరూపముగాను

తథా 'న వాచం విజిజ్ఞాసీత వక్తారం విద్యా' దిత్యాది. అంతే 'స ఏష ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మానందోఽజరోఽమృత' (కౌ3-8) ఇత్యాది. తత్ర సంశయః---కిమిహ ప్రాణశబ్దేన వాయుమాత్రమభిధీయతే. ఉత దేవతాత్మా, ఉత జీవః, అథవా పరం బ్రహ్మేతి. ।

మాధ్యమికః : నన్వతఏవ ప్రాణ ఇత్యత్ర వర్ణితం ప్రాణశబ్దస్య బ్రహ్మపరత్వం. ఇహాపిచ బ్రహ్మలింగమస్తి 'ఆనందోఽజరోఽమృతః' ఇత్యాది, కథమిహ పునస్సంశయస్సంభవతి. ।

